## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్: రైతుకు భరోసా–రేవంతన్న..9 రోజుల్లోనే 9,000 కోట్లు రైతు ఖాతాల్లోకి జమ చేసిన ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రైతు భరోసా సంబురాల్లో అన్ని మండల,మున్సిపల్,కార్పొరేషన్ కేంద్రాలలో రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ రోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు



## చిత్రపటానికి పాలాభిషేకం



మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జిల్లా:తెలంగాణ రైతులకు శ్రేయస్సు కొరకే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మరియు మంత్రివర్గం నిర్ణయాలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా పథకం తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతుల ఖాతాలో జమ వేసిన సందర్భంగా ఆనందోత్సవాల్లో రైతులు మేడ్చల్ పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మేడ్చల్ జిల్లా మేడ్చల్ ఉమ్మడి మండలం, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల వేముల శ్రీనివాస్ రెడ్డి, గోమారం రమణారెడ్డి , గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం విజయవంతంగా పూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ,జిల్లా ,మండల, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఫ్లెక్సీకి పాలభిషేకం చేసి రైతు విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జి రవి ముదిరాజ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు.

## పెండింగ్ సర్టిఫికెట్లను జారీ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ మల్కాజ్గిరి: పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్ల ను సత్వరమే జారీ చేయాలి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకై చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెను వెంటనే జారీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారును ఆదేశించారు.గురువారం కుత్బుల్లాపూర్ మండలలో పర్యటించి, మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం మీ– సేవా ద్వారా చేసుకున్న పెండింగ్ దరఖాస్తులను, రెవెన్యూ రికార్డులను, రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అని పరిశీలించి, నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల ఇచ్చే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే మండలంలోని గాజులరామారంలోని సర్వేనెం: 307 , 342 గల ప్రభుత్వ భూములు, అందుకు సంబంధించిన మ్యాపులను అదనపుకలెక్టర్ పరిశీలించారు. భూమిహద్దులు, భూమి యొక్క పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమనకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఆర్‌డి ఓ శ్యామ్‌ప్రసాద్, ఇంచార్జీ తహాశీల్దార్ స్వామి, రెవెన్యూ సిబ్బంది ,త దితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్తి భారత్ కార్యక్రమం



నంగునూరు జూన్ 26(ప్రజాప్రతినిది): అవగాహన ద్వారానే టిబి వ్యాధిని నివారించవచ్చని రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ స్వామి అన్నారు గురువారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లయితే టీ బి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం

**-అవగాహన ద్వారానే టీబిని నిర్మూలించవచ్చు**

**-రాజగోపాలపేట పిహెచ్ సి హెచ్ ఈఓ స్వామి...**

హైపర్ టెన్షన్ పేషెంట్లకు ప్రభుత్వమే ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిపి షుగర్ పరీక్షలు చేశారు అనుమానిత కేసులను గుర్తించి వారికి ఎక్స్ రే తెమడా పరీక్షల కోసం 102 వాహనంలో సిద్దిపేట జి జిహెచ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ శ్రీనివాస్ టీబి యూనిట్ సూపర్వైజర్ రాజ హెల్త్ అసిస్టెంట్లు మహేందర్ లింగం గౌడ్ ఏఎన్ఎం జ్యోతి ఆశ వర్కర్లు మన్నెమ్మ బాల్ లక్ష్మి, కవిత రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## పెన్ పహాడ్ మండల్ లో ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

**-ఏసీబీ కి చిక్కిన పంచాయతీ కార్యదర్శి...**

**-పెన్ పహాడ్ (మం) అన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ పై ఏసీబీ అధికారులు దాడి....**

**-బొగ్గు ఉత్పత్తి కోసం ఎన్ ఓ సి జారీ చేయడానికి లంచం డిమాండ్....**

**-రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అధికారి....అరెస్ట్ చేసి కేసు నమోదు చేసిన అధికారులు...**



మనప్రజాప్రతినిధి//సూర్యాపేటజిల్లా పెన్ పహాడ్:బొగ్గు ఉత్పత్తి కోసం ఎన్ ఓ సి జారీ చేయడానికి లంచం డిమాండ్ సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలము అన్నారం గ్రామ కార్యదర్శి సతీష్ కుమార్ పై ఏసీబీ అధికారులు దాడి, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్ట్ చేసి కేస్ నమోదు చేసినా అధికారులు. తమకు అధికారం ఉన్నప్పుడే ఆస్తులను పెంచుకుంటాం ప్రజలు ఎక్కడ పోతే ఏమిటి మాకు కావాల్సింది సొమ్ము అంటున్నారు ప్రభుత్వ శాఖల పనిచేసే కొంత మంది అవినీతి అక్రమార్కులు. కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని ఉన్నత స్థాయి సిబ్బంది వరకు ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కి జైల్లో ఉసలు లెక్కబెడుతున్నారు అయినా బుద్ధి రావడం లేదు, ఇకనైనా లంచగొండి అధికారులు బుద్ధి తెచ్చుకొని ప్రజా శ్రేయస్ కొరకు ఉద్యోగం చేయండి మీరు కూడా అవినీతి తిమింగలం గా మారకుండా ఉద్యోగం చేయాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎంత పెద్ద అధికారైన లంచం తీసుకుంటే కఠినమైన చర్యలు తప్పవు అని అధికారులు అన్నారు.

## విద్యార్థులకు పురస్కారం




నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:నేరేడుచర్ల మండలకేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల గత పదవతరగతి పరీక్షలలో 100 (52/52) ఉత్తీర్ణతతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు గణితశాస్త్రంలో 92 మార్కులకు పైగాసాధించిన ఐదుగురు విద్యార్థులకు పాఠశాలలోగణిత సహోపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డివారి తండ్రిగారైన కొనతం సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కవిద్యార్థికి వారి తల్లిదండ్రులసమక్షంలో రూ 10,000/ ల చొప్పున మొత్తం రూ. 50,000/ ల నగదు బహుమతిని ఉదయం ప్రార్థన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతులమీదుగా అందించారు అనంతరం హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలముందు విద్యార్థులలో పోటీతత్వాన్నిపెంచి చైతన్యపరచి ఉత్తమఫలితాలు సాధించేందుకు ఇట్టి నగదుబహుమతినిప్రకటించి ఉత్తమ ఫలితాలుసాధించేందుకు తమవంతుసహకరించిన గణిత సహోపాధ్యాయులు కొణతం వెంకట్ రెడ్డి అభినందనీయులని కొనియాడారు తదుపరి హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు గణిత సహోపాధ్యాయులు వెంకట్ రెడ్డిని ఘనంగా సత్కరించి నగదు బహుమతిని పొందిన విద్యార్థులు పాల్వాయికీర్తన, బానోత్ మనోజ్, షేక్ ఇమ్రాన్, సంతోష్, కీర్తి లను అభినందించారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఏం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి అన్నపూర్ణ నరసింహరావు నాగమణి మాధవి అశ్రుణ్ ఎన్ వెంకటేశ్వర్లు భానుమతి జానయ్య బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాలు సాహెబ్ సరస్వతి నాగేష్ తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు